విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
ఆదివారం 15 డిసెంబర్ 2024
8 పేజీలు

జనవరి 10 నుండి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు

(ఫోటో 44)

- అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు
- టోకెన్లు కలిగిన భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి

వార్త 2లో

రోడ్ల నిర్మాణానికి....

అధిక ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- యాదమరి మండలంలో రూ. 7.10 కోట్లతో రోడ్డు పనులకు శ్రీకారం చుట్టిన కలెక్టర్, పూతలపట్టు ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు : రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. శనివారం రూ.7కోట్ల 10లక్షల తో యాదమరి మండలంలో రోడ్డు పనులకు జిల్లా కలెక్టర్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రోడ్ల నిర్మాణంలో భాగంగా మరమ్మత్తులకు గురైన రోడ్లను వేగంగా మరమ్మత్తులు చేయించాలని, ప్రజాసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో నూతనంగా రోడ్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా పూతలపట్టు నియోజక ర్గం నందు గల యాదమరి మండలంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని, ఈ రోడ్డు తమిళనాడు సరిహద్దు నుంచి యాదమరి పోలీసు స్టేషన్ వరకు 8 కి.మీ నిర్మిస్తున్నామని, ఇందులో 4 కి.మీ రోడ్డును కొత్తగా వేయడం జరుగుతుందని, మిగిలిన రోడ్డుకు మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి సుమారుగా రూ. 7 కోట్ల 10 లక్షలు వరకు ఖర్చు అవుతుందని, 12 హ్యాబిటేషన్స్ 2 గ్రామ పంచాయతీలకు ప్రయోజనం జరుగుతుందని తెలిపారు. పూతలపట్టు శాసన సభ్యులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ల సహకారంతో, జిల్లా కలెక్టర్ వారి చొరవతో

2లో



ఉచిత పంటల బీమాకు...

మంగళం

- నాటి ప్రభుత్వం కట్టింది నేటి ప్రభుత్వానికి ఏమైంది
- రైతు ప్రీమియం కట్టాల్సిందే
- బీమా చేయాలంటూ ఉన్నతాధికారులు ఆదేశాలు
- టార్గెట్ పూర్తి చేయాలంటూ సిబ్బందికి హుకుం
- బీమా కట్టలేమంటున్న కర్షకులు
- ప్రభుత్వ తీరుపై రైతులు ఆగ్రహం

రైతుకు అండగా ఉంటాం... ఓట్లు వేయండి... గత ప్రభుత్వానికంటే ఘనంగా తోడుంటాం.... రైతు రాజ్యమని నిరూపిస్తాం.. అధికారంలోకొస్తే అన్నీ తామై నడిపిస్తామంటూ ఊదరగొట్టారు... అధికారంలోకి వచ్చారు... ఉచిత పంటల బీమాకు మంగళం పాడారు.. వాటా కట్టాలంటూ ఆదేశాలు జారీ చేశారు... రైతుల ఆశలను చిదిమేశారు... బీమా చేయండి అంటూ కిందిస్థాయి సిబ్బందిని పురమాయించారు... రైతులు ససేమీరా అంటున్నారు... నిలదీస్తున్నారు.. ప్రభుత్వ తీరుపై మండిపడుతున్నారు.

వార్త 2లో

నీటి సంఘాల ఎన్నికల్లో...

ఏకగ్రీవాలను వ్యతిరేకిస్తున్నాం

- వర్షాలకు పంటలు నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి
- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు డిమాండ్



విశాలాంధ్ర-పుత్తూరు: నగరి సిపిఐ పార్టీ కార్యాలయం నందు ముఖ్యుల సమావేశం పట్టణ కార్యదర్శి వెలన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానా యుడు, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ రైతుల నీటి సంఘాల ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దానిని సిపిఐ పార్టీ స్వాగతిస్తున్నదన్నారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా అధికారపార్టీ ఏకగ్రీవం చేసుకోవడానికి జోక్యం చేసుకుని వారి అనుకూల వర్గాన్ని ఎన్నుకోవడాన్ని సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకునే విధానానికి తాము వ్యతిరేకం కాదని, స్వచ్ఛందంగా రైతులు నీటి సంఘాలను ఎన్నుకోవాలన్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో జనజీవనం అస్తవ్యస్తమైంది. రైతులు వేసిన

2

మంగళం

విశాలాంధ్ర-పలమనేరు: గత ప్రభుత్వం అమలు చేసిన ఉచిత పంటల బీమా పథకానికి ప్రస్తుత ప్రభుత్వం మంగళం పాడింది. పథకాన్ని రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయం రైతుల పాలిట శాపంగా మారింది. ఆరుగాలం శ్రమించే రైతుకు కష్టాల్ని తెచ్చిపెట్టింది. గత ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద రైతుకు అండగా నిలిచేలా రైతు వాటా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించేలా ఆదేశాలు జారీ చేసింది. రైతులు సాగు చేసిన పంటలను కిందిస్థాయి వ్యవసాయ శాఖ సిబ్బంది ఈ-క్రాప్ బుకింగ్ చేస్తే చాలు బీమా కిందకు వచ్చేది. దీంతో రైతు పైసా చెల్లించాల్సిన అవసరం ఉండేది కాదు. వాతావరణ, ప్రకృతి విపత్తుల దృష్ట్యా పంట నష్టం సంభవిస్తే రైతులకు పరిహారం దక్కేది. ఇలా వి.కోట మండలంలో ప్రతి రైతుకు పరిహారం దక్కింది. ఒక్కో రైతు ఖాతాకు 20వేల నుంచి లక్ష రూపాయలు దాకా రైతు ఖాతాలకు పరిహారం నగదు జమ అయ్యింది. దీంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఆపత్కాలంలో రైతులను ఆదుకున్నారంటూ రైతుల్లో హర్షాధికేతాలు వ్యక్తమయ్యాయి. సుమారు పదివేల మందికి పైగా రైతులు లబ్ధి పొందారు. 4 కోట్ల రూపాయల వరకు రైతులు ఖాతాలో జమయ్యాయి. ఈ పథకం 2024 వరకు కొనసాగింది. జూన్‌లో కొత్త ప్రభుత్వం కొలువు తీరింది. ఉచిత పంటల బీమా పథకాన్ని కొనసాగిస్తారని రైతులు ఆశగా ఎదురు చూశారు. ఆశలు ఆవిరయ్యాయి. 2014 నుండి 2019 వరకు రైతులే ప్రీమియం చెల్లించేలా ఆదేశించిన ఆదేశాలకు జవసత్వాలు పోసింది. తిరిగి ఆ ఉత్తర్వులనే అమలు చేసేందుకు సిద్ధమైంది. ఆ మేరకు రైతు వాటా చెల్లిస్తేనే బీమా వర్తిస్తుందంటూ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై రైతులు మండిపడుతున్నారు. రైతుల పక్షాన నిలబడి ప్రీమియం చెల్లించాల్సిన ప్రభుత్వం బాధ్యతను విస్మరించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కాలంలో రైతులకు మేలు చేస్తామన్న మాటలు ఏదున్నాయంటూ నిలదీస్తున్నారు. రైతే వాటా చెల్లించాలంటూ ప్రభుత్వం నిర్ణయించడం రైతును దగా చేయడమేనని తీవ్రస్థాయిలో రైతులు ధ్వజమెత్తుతున్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు పంటల బీమా పథకం కింద రైతు వాటా కట్టించాలని ఉన్నత స్థాయి అధికారులు కిందిస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. టార్గెట్ ఇచ్చి మరి పూర్తి చేయాలని హుకుం జారీ చేస్తున్నారు. ఆ మేరకు ప్రీమియం చెల్లించాలంటూ రైతుల వెంట తిరిగిన రైతులు ససేమిరా అంటున్నారు. ఉచిత పంటల బీమా ఏమయిందంటూ సిబ్బందిని నిలదీస్తున్నారు. ఏమైనా చేయండి.. మాకు సంబంధం లేదు. మీరు ప్రీమియం కట్టాల్సిందే అంటూ గ్రామ స్థాయి వ్యవసాయ, ఉద్యాన సహాయకుల పైస్థాయి అధికారులు ఆదేశిస్తున్నారు. దీంతో ఏమి చేయాలో దిక్కు స్థితిలో వారు తలలు పట్టుకుంటున్నారు. రైతులు ప్రీమియం కట్టమంటే కుదరదంటూ చెబుతున్నారు. ప్రీమియం కట్టకంచకపోతే ఉన్నతాధికారుల వద్ద మాటలు పడాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం ఉచిత పంటల బీమాను అమలు చేయాలని రైతులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

వైకుంఠ ద్వార దర్శనాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి ఆలయంలో అత్యంత ప్రాముఖ్యమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని వచ్చే ఏడాది జనవరి 10 నుండి 19వ తేది వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంది. భక్తులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేయడమైనది.వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం నేపథ్యంలో టీటీడీ తీసుకున్న నిర్ణయాలుదర్శన టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు కానీ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు.చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన విశేష దర్శనాలు ఈ పది రోజుల పాటు రద్దు.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు పది రోజుల పాటు రద్దు. భారీ క్యూలైన్లు నివారించి గరిష్ఠ సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు.గోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవు. దర్శన టోకెన్లు/టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు.భక్తులకు కేటాయించిన టైంస్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచన.మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ చైర్మన్ లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనాలకు అనుమతించబడరు. 11 నుండి 19వ తేది వరకు వీరిని దర్శనాలకు అనుమతిస్తారు.3వేల మంది యువ శ్రీవారి సేవకులను, అవసరమైన మేరకు యువ స్కౌట్స్ - గైడ్స్ ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకోవడం జరుగుతుంది.

ఏకగ్రీవాలను వ్యతిరేకిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి) వేరుశెనగ వరి పంటలు నష్టపోయారు. పంటలు నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని స్థానిక ఎంఎల్ఏలు, ప్రజాప్రతి నిధులు రైతులను పరామర్శించలేదన్నారు. పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పడమట మండలాల్లో ఏనుగులు పంటలను ధ్వంసం చేస్తున్నప్పటికీ ఏనుగులను అరికట్టడానికి రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. కావున నీటి సంఘాలు ఎన్నికలు ఏకగ్రీవం చేసుకోవడంలో చూపించేటువంటి చొరవ ప్రజాప్రతినిధులు నష్టపోయిన రైతులను ఆదుకునే దానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్యా సిపిఐ పార్టీ పట్టణ నాయకులు వేలన్ భాషా, ఏఐటియుసి నాయకులు మురళి, రాజేంద్ర, శేఖర్, రాజేష్ పాల్గొన్నారు.

అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి) పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం నందు చాలా సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోని రోడ్డుకు నిర్మాణం మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మరో 2 నెలలలోపే ఈ రోడ్డును పూర్తి చేయడం జరుగుతుందని, పూర్తిగా డ్యామేజ్ జరిగిన చోట రోడ్డును కొత్తగా నిర్మించడం జరుగుతుందని, పాక్షికంగా డ్యామేజ్ అయిన చోట మరమ్మత్తులు నిర్వహించడం జరుగుతుందని, ఇది మంచి ప్రభుత్వమని, ఇచ్చిన మాట తప్పక నిలబెట్టుకుంటుందని ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన ఇందుకు నిదర్శనమని, యాదమరి మండలంలో అవసరమైన చోట్ల రోడ్ల నిర్మాణం పనులు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎం ఎల్ సి దొరబాబు, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ శ్రీనివాసులు, పి ఆర్ ఈ ఈ చంద్రశేఖర్ రెడ్డి, ఇతర స అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీపురం సీతారామయ్యకు పౌర సన్మానం

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు పట్టణానికి చెందిన శ్రీపురం సీతారామయ్య, ఈ ప్రాంతంలో పలు దశాబ్దాలుగా లక్షలాది రూపాయలు స్వంత నిధులు వెచ్చించి, నిస్వార్థంగా చేస్తున్న అనేక ప్రజోపయోగ సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ వారి 88వ పుట్టినరోజు సందర్భంగా ఈ ఆదివారం సాయంత్రం 4 గంటలకు మదనపల్లి రోడ్డు గుండుబావి వద్ద గల లయన్స్ క్లబ్ సమావేశపు హాలు నందు పౌర సన్మానం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సంఘాలైన ఏపీఎన్జీజీవో సంఘం, పలమనేరు ప్రకృతి, పలమనేరు పరిరక్షణ సమితి, రత్న బయోలైఫ్, శ్రీ కన్యకా పరమేశ్వరి ఎడ్యుకేషనల్ ట్రస్ట్, జన విజ్ఞాన వేదిక, శ్రీ వాసవి మహిళా మండలి, పలమనేరు రచయితల సంఘం, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి, రసజ్ఞుల సమాఖ్య, లయన్స్ క్లబ్ వార్ల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి సమాజ హితం కోరే ప్రతి ఒక్కరూ తప్పక హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.

అక్రమ కట్టడం కూల్చివేతలో హై'డ్రామా'

మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధు వీరంగం - స్వర్ణముఖినది ఒడ్డున ఉద్రిక్తత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో స్వర్ణముఖినది ఒడ్డున అక్రమ కట్టడం కూల్చివేతలో హై'డ్రామా' నెలకొంది. వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి అధికారులపై వీరంగం సృష్టించారు. పురపాలక అధికారులను పరుష పదజాలంతో దూషిస్తూ బెదిరింపులకు దిగారు. ఈ నేపథ్యంలో స్వర్ణముఖినది ఒడ్డున ఉద్రిక్తత నెలకొంది. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ సమీపంలో స్వర్ణముఖినది ఒడ్డున పొనగల్ రెవిన్యూ పరిధిలో సర్వే నంబరు:218-8లో వి.రాజశేఖర్ రెడ్డి సతీమణి వి.చెంచులత, రాజశేఖర్ రెడ్డి కుమారుడు వి.రోహిత్ రెడ్డి పేరున రివర్ వ్యూ హెటల్, రిసార్ట్ నిర్మించారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డికి రివర్ వ్యూ అధినేత రాజశేఖర్ రెడ్డి ప్రధాన అనుచరుడు. బియ్యపు మధుసూదనరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తన కార్యకలాపాలన్నీ ఈ రిసార్ట్ వేదికగా చేసేవాడు. ఇది అనధికారికంగా నిర్మించారని... నది బఫర్ జోన్ లో ఉందంటూ కూల్చి వేయాలని శ్రీకాళహస్తి పురపాలక సంఘం అధికారులు నిర్ణయించారు. శనివారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో స్వర్ణముఖి నది వద్దకు వచ్చారు. నది బఫర్ జోన్ లో ఉన్న అతిథి గృహాన్ని, హెటల్ ను కూల్చి వేయడానికి కమిషనర్ బీవీ గిరి కుమార్, పట్టణ ప్రణాళిక అధికారిణి వి.శారద ప్రయత్నించారు. ఈ సమాచారం తెలియడంతో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పెద్ద సంఖ్యలో తన అనుచరులతో వచ్చి అడ్డుకున్నారు. అధికారులను దూషించారు. అక్రమ కట్టడం తొలగించకుండా ఎక్సకవేటరుపై అడ్డంగా కూర్చున్నారు. రివర్ వ్యూ రిసార్ట్ కూల్చివేస్తే తాను కాల్చుకుని చస్తానంటూ బెదిరింపులకు దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగా అతిథి గృహానికి ముందున్న చిన్న గోడను ఎక్సకవేటరుతో తొలగించి మున్సిపల్ అధికారులు వెళ్లిపోయారు. ఆ తర్వాత శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, డీయస్పీ కె. నరసింహమూర్తి పోలీసు బందోబస్తుతో రాగా మున్సిపల్ కమిషనర్ బీవీ గిరికుమార్, పట్టణ ప్రణాళిక అధికారిణి వి.శారద తిరిగి ఎక్సకవేటరుతో యంత్రంతో వచ్చారు. తిరుపతి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి, శాసనమండలి సభ్యులు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం కూడా కూల్చివేతకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. అయితే ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి అందరినీ ఒప్పించి ప్రహరీ గోడను పూర్తిగా తొలగించారు. బుధవారం లోపు అక్రమ కట్టడాలను తొలగించాలని లేదంటే అదే రోజు తిరిగి కూల్చివేస్తామని ఆయన స్పష్టం చేసి వెళ్లిపోయారు. అయితే రిసార్ట్ నిర్వాహకుడు రాజశేఖర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. భారీ పోలీసు బందోబస్తుతో రివర్ వ్యూ రిసార్ట్ వద్దకు వచ్చారు. ఈయనకు తోడుగా పురపాలక అధికారులు కూడా నిలిచారు. వీరి పర్యవేక్షణలో పురపాలక సిబ్బంది రిసార్ట్ ఆర్చీ, గోడలు కూల్చివేశారు. ఈ అక్రమ కట్టడం కూల్చివేత సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్రస్థాయిలో అధికారులను బెదిరిస్తూ పరుష పదజాలంతో దూషించారు. విద్యావంతులైన అధికారులు కూడా ఇటువంటి విధానాన్ని అవలంబించడం మంచిది కాదని ఆగ్రహించారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని... కొత్త భవనాలు నిర్మించాలంటే ప్రజలు భయపడుతున్నారన్నారు. గత ఐదేళ్లలో తాను ఎంతో శ్రీకాళహస్తిని ఎంతో అభివృద్ధి చేశానని... ప్రజలకు నష్టం కలిగించలేదన్నారు. ఒక ఇంటిని కూడా తొలగించలేదని చెప్పారు. తనపై కసి, కక్ష ఉంటే కేసులు పెట్టి జైలుకు పంపించాలన్నారు. ప్రజలపై దొంగ కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టడం మంచిది కాదన్నారు. ఎటువంటి నోటీసులు లేకుండా... పట్టా భూమిలో ఉన్న కట్టడాలను అక్రమ కట్టడాల పేరుతో కూల్చివేతకు రావడం మంచిది కాదన్నారు. శ్రీకాళహస్తిలో ఎన్నో అక్రమ కట్టడాలు ఉన్నాయని అన్నిటినీ తొలగిస్తే ఒకరు కూడా మిగలరని ఆయన స్పష్టం చేశారు. ఎవరు ఎలాంటి తప్పులు చేస్తున్నారో భగవంతుడు చూస్తున్నాడని... ఆయన ఎవరినీ వదిలి పెట్టడన్నారు. తప్పులు చేస్తే ఎవరినీ వదలడని, ఈ విధానం మంచిది కాదన్నారు. అక్రమ కట్టడం కూల్చివేత సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. బియ్యపు మధు అధికారులు, నాయకులపై ఆరోపణలు చేశారు. ఇటువంటి కార్యక్రమాలకు దిగితే భవిష్యత్తులో అధికారులు కోర్టులలో ఇబ్బందులు పడతారన్నారు. కాగా బియ్యపు మధు విధానాన్ని పలువురు తప్పు బట్టారు. రాజీవ్ నగర్ లో బియ్యపు మధు అనుచరులు అక్రమంగా కట్టిన ఇళ్లను కూల్చుతుంటే అక్కడకు ఆయన రాలేదని... ఇపుడు బంధువులకు చెందిన రిసార్ట్ కూల్చుతుంటే రావడం విడ్డూరంగా ఉందంటూ పలువురు విమర్శించారు. మొత్తానికి స్వర్ణముఖినది ఒడ్డున అక్రమ కట్టడం కూల్చిన అధికారుల ధైర్య సాహసాలను పట్టణ వాసులు అభినందిస్తున్నారు.

రాజీయే రాజ మార్గం

విశాలాంధ్ర-గూడూరు: రాజీయే రాజ మార్గమని లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకోవడం వల్ల సమయము, డబ్బును ఆదా చేసుకోవచ్చని గూడూరు ఏడవ అదనపు జిల్లా జడ్జి పర్వీన్ సుల్తానా బేగం వెల్లడించారు. గూడూరు పట్టణం లోని కోర్టు ప్రాంగణంలో జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. పలుకేసుల్లోని కక్షిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడవ అదనపు జిల్లా జడ్జి పర్వీన్ సుల్తానా బేగం మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలతో కేసులు పెట్టుకుని సంవత్సరాల తరబడి కోర్టు చుట్టూ తిరగడం వల్ల డబ్బు సమయం వృధా అయిపోతుందని అన్నారు. న్యాయస్థానాల్లో కేసులు తగ్గించేందుకు విరివిగా లోక్ అదాలత్ జరుగుతున్నా యని తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం వల్ల ఇరు వర్గాలవారు మనస్శాంతిగా జీవించవచ్చని సూచించారు. ఈ సమావేశంలో సబ్ జడ్జిలు జయలక్ష్మి, లోకనాథం, లాయర్లు పలు బ్యాంకుల అధికారులు కక్షిదారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం

విశాలాంధ్ర-తొట్టంబేడు: పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై శ్రీకాళహస్తి పట్టణ శివారు వీఎంపల్లె సమీపంలో వంతెనపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నెల్లూరు జిల్లాకు చెందిన హేమలత (22) అనే యువతి దుర్మరణం చెందింది. శ్రీకాళహస్తి రెండవ పట్టణ సీఐ వెంకటేశులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా జలదంకి పట్టణానికి చెందిన బండ్లమూడి చంద్రమౌళి కుమార్తె బండ్లమూడి హేమలత అనే యువతి తన బంధువుతో కలసి ద్విచక్ర వాహనంలో తిరుపతి నుంచి నెల్లూరు వైపు వెళుతూ... శ్రీకాళహస్తి పట్టణ శివారు వీఎంపల్లె సమీపంలో గల వంతెనపై ఇదే మార్గంలో వెళుతున్న లారీని ఓవర్ టేక్ చేశారు. ఈ సమయంలో హేమలత వద్ద ఉన్న బ్యాగు లారీకి తగులుకుంది. దీంతో ఆమె లారీ వెనుక చక్రాల కింద పడటంతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లారు. హేమలత భౌతిక కాయాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై శ్రీకాళహస్తి రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు జారిపడి మహిళ మృతి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్లో ప్రమాద వశాత్తు జారిపడి మహిళ మృత్తి చెందిన సంఘటన చోటుచేసు కుంది. గూడూరు రైల్వే పోలీసుల కథనం మేరకు ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సబిత ఆచార్య (52)గా గుర్తించామన్నారు. ఒరిస్సా నుండి బెంగుళూరుకి వెళ్తున్న దొరంతో ఎక్స్‌ప్రెస్ గూడూరు రైల్వే జంక్షన్‌లో ఆగినది. ఆమె దిగి ఎక్కే క్రమంలో జారిపడి మృతి చెందిందన్నారు. అనంతరం రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృత దేహాన్ని గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

పిచ్చాటూరు ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా విజయ్ కుమార్

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలంలోని నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు విజయ్ కుమార్, కమిటీ సభ్యులను ఎస్సీ సెల్ లీడర్ నాగరాజు, జనసేన నాయకుడు సుగంధర్ తాత్కాలిక ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లోక్ అదాలతో 685 కేసుల పరిష్కారం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా శనివారం స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో 685 కేసులు పరిష్కారమైనట్లు న్యాయమూర్తి ఎస్. అనిల్ కుమార్ తెలిపారు. అందులో ఎన్‌టిసి కేసులు 66 క్రిమినల్ కేసులు 32 ఎక్సైజ్ కేసులు 25 సివిల్ కేసులు నాలుగు బ్యాంక్ కేసులు ఏడు బిఎస్ఎన్ఎల్ కేసులు 11 పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కక్షిదారులు లోక్‌దాలత్ను సద్వినియోగం చేసుకొని ఇరువురు గెలిచి సంతోషంగా జీవితాన్ని సాగించాలని కోరారు లోకదాలత్ అనేది ఒక మంచి ప్లాట్ఫార్మని ప్రతి ఒక్కరూ దీన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్షణిక ఆవేశంలో తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వల్ల జీవితాల వల్ల మానవ సంబంధాలు పూర్తిగా తెగిపోతున్నాయని దయచేసి ఎవరు కేసుల జోలికి పోవద్దని సూచించారు కుటుంబ సభ్యులందరూ కలసి మెస్సి ఉండాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మద్యపానము సేవించి వాహనాలు నడపరాదని కోరారు. ఆయన వెంట సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సుబ్బారావు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్ సూళ్లూరుపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.శ్రీరాములు యాదవ్ లోకదాలత్ సభ్యులు కే.ధర్మ ప్రసాద్ న్యాయవాదులు ఉన్నారు.

పుంగమ్మ చెరువు అధ్యక్షుడిగా చిన్నా రెడ్డప్ప ఏకగ్రీవం

విశాలాంధ్ర-పుంగనూరు: రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన నీటి సంఘాల ఎన్నికలను పుంగనూరులో భారీ పోలీస్ బందోబస్తు నడుమ అధికారులు పగడ్బందీగా నిర్వహిం చారు. అందులో భాగంగా పుంగమ్మ చెరువు ఆయకట్ట దారుడు ఎం.చిన్న రెడ్డప్ప మొదలియార్ అధ్యక్షుడిగా కే.పద్మావతమ్మ ఉపాధ్యక్షులుగా పోటీ చేయగా రైతులందరూ ఏకగ్రీవంగా వీరిని ఎన్నుకోవడం జరిగింది. వీరు ఎన్నికైనట్లు అధికారులు వారికి డిక్లరేషన్ ఫామ్ అందించడం జరిగింది. గెలుపొందిన వారిని టిడిపి నాయకులు ఎం.శ్రీకాంత్ కిరణ్ జనసేన నాయకులు నరేష్ రాయల్ ఘనంగా సన్మానించడం జరిగింది.

వత్రపాలెంలో వరద బాధితులకు ఆహార పొట్లాల పంపిణీ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలో గల వత్రపాలెం ప్రాంతం నందు గడిచిన రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతమైన వత్రపాలెంలోని ఇళ్ళు వరదలో మునిగిపోవడమే కాకుండా, అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీనిలో భాగంగా ఆ ప్రాంత వాసులు సుమారు 500 మందికి సంస్థల అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త.. కొండేపాటి గంగా ప్రసాద్ ఆర్థిక సాయంతో ఫుడ్ పాకెట్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుతోట రమేష్, తిరుమూరు సుధాకర్ రెడ్డిల అధ్వర్యంలో వత్రపాలెం వాసులకు ఆహారాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పార్థసారథి, మేడా సాయి నారాయణ, కొమరంజేరి శ్రీధర్, వెంకటేష్ యాదవ్, కొండలరావు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘం ఎన్నికలు

- 217 చోట్ల ఎన్నికలు ఏకగ్రీవం

- తవణంపల్లి మండలం తొడకర ఎన్నిక వాయిదా

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు కొన్ని స్వల్ప సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగాయి. జిల్లావ్యాప్తంగా 220 సాగునీటి సంఘాల ఎన్నికలకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. శనివారం జిల్లా వ్యాప్తంగా ఈ ప్రక్రియ ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో కొనసాగింది. జిల్లాలో 220 సాగునీటి సంఘాలు ఉండగా అందులో 217 సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవంగా కాగా, సదం మండలంలో రెండు చోట్ల ఎన్నికలు జరిగాయి. తవణంపల్లి మండలం తొడకర సాగునీటి సంఘానికి ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ సంఘానికి నామినేషన్ ప్రక్రియ గందరగోళంగా కొనసాగడంతో అధికారులు ఎన్నికను వాయిదా వేశారు. జిల్లాలో మొత్తం 220 సాగునీటి సంఘాలు ఉండగా అందులో 49 వేలమంది సభ్యులు ఉన్నారు. గతంలో ఎన్నికలను చేతులెత్తే విధంగా నిర్వహించేవారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్ల పద్ధతిని ప్రవేశపెట్టారు. ప్రతి మండలానికి ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్‌ను నియమించారు. జిల్లా ఇరిగేషన్ శాఖ రెవెన్యూ శాఖ సంయుక్తంగా ఎన్నికల నిర్వహణను చేపట్టారు. శనివారం జరిగిన ఎన్నికల్లో కొన్ని స్వల్ప సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిశాయి.

ప్రశాంతంగా పలు చెరువులకు సాగునీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలంలో పలు చెరువులు సంబంధించి సాగునీటి వినియోగదారుల సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో సాగునీటి సంఘాలకు ఎన్నికలను నిర్వహించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఇరిగేషన్ డిఈ సుబ్బరత్నారెడ్డి ఆధ్వర్యంలో ఏఈ ప్రభాకర్ రెడ్డి పర్యవేక్షణలో మండలంలోని 13 చెరువులకు సంబంధించి సాగునీటి వినియోగ దారుల సంఘాలకు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యా యి. ఇందులో భాగంగానే ఎన్నికైన నియోజవర్గ ప్రాదేశిక సభ్యులు అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. ఈ క్రమంలో సత్యవేడు పట్టణం మెయిన్ స్కూల్లో నిర్వహించిన ఎన్నికల్లో దలవాయి అగ్రహారం చెరువుకు సంబంధించి సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా ప్రదీప్ కుమార్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. అయితే ఇక్కడ నాలుగవ టిసి సభ్యులకు సంబంధించి ఇటు వెంకటేశ్వర్లు, అటు అరసన్ పోటీ పడ్డారు. దీంతో 7 మంది రైతుల్లో ఐదు మంది వెంకటేశ్వర్లుకు మద్దతు తెలుపగా ఇద్దరు మాత్రం అరసన్ కు మద్దతు తెలుపుతూ చేతులు ఎత్తారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు ఎన్నికైనట్లు ప్రకటించారు. అలాగే మిగిలిన చెరువులకు సంబంధించి సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు వివరాలు. పుదుకుప్పం చెరువుకు వినాయకమ్, రాజకుమార్, అంబాకంకు శివానందం,కోదండన్, మదనంజేరి చెరువుకు పలని, మురళి, సిరణంబాదూరు పెద్దచెరువుకు అల్లా స్వామి, అన్నైగన్, చిన్నచెరువుకు చంద్రశేఖర్, చెల్లయ్య, మదనంబేడు చెరువుకు పార్థసారథి, పరంధామన్, వెంకటరాజుల కండ్రికగకు గోవిందరాజులు, రమేష్ ఎన్నికయ్యారు. కన్నవరం-జడేరి చెరువుకు పెద్దపాలు రాణమ్మ, చింతపండు పురుషోత్తం, ఒబుల్ రాజుల కండ్రిగ చెరువుకు వరదరాజుగిరిబాబు, సురేష్, పీవీ పురంకు బుజ్జమ్మ, నాగరత్న, రాజగోపాలంపురంకు మాచర్ల మునిరత్నం, కొత్తపల్లి చిన్నకాటయ్య, పేరండం చెరువుకు సంబంధించి అధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మునస్వామి ఎన్నికయ్యారు. కాగా సాగునీటి వినియోగదారుల సంఘాలకు ఎన్నికైన నియోజవర్గ ప్రాదేశిక సభ్యులకు, అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు ఆయా ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందించారు. స్థానిక సీఐ మురళి నాయుడు సూచనల మేరకు ఎస్సై రామస్వామి పర్యవేక్షణలో ఎన్నికల నిర్వహణ కేంద్రాల వద్ద పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. రాజగోపాలపురం జనసేన పార్టీకి కేటాయించగా మిగిలిన సాగునీటి సంఘాలన్నీ టిడిపి మద్దతు దారులే గెలుపొందినట్టు తెలుస్తుంది.

జనసేనా తొలి విజయం కూటమిలో ప్రత్యేక స్థానం

చదళ్ల నీటి సంఘం ఆయకట్టు దారుడిగా ఆర్.చంద్రారెడ్డి ఏకగ్రీవం

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు మండలం నీటి సంఘాల ఎన్నికలను పాలకులు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో దాదాపు అన్ని పార్టీ లకు సంబంధించిన అభ్యర్థులు కమిటీలో పోటీకి సిద్ధమైన పుంగనూరు మండలం చదళ్ళ గ్రామంలో ఉమ్మడి కూటమి టిడిపి నాయకులు, జనసేన నాయకులు డా. వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాలతో నీటి సంఘం ఆయకట్టుకు సంబంధించి నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఏకగ్రీవం అయ్యేందుకు పంతాలు, పట్టింపులు ఉండకపోవడంతో పాటు, ప్రభుత్వ పరంగా ప్రోత్సాహక బహుమతి కూడా ఉంటుందని గ్రామాల్లో రైతులకు తెలియజేసి చెరువులు బాగుపడితే రైతన్నలకు ఉపయోగంను ఆయకట్టు దారులందరికి తెలియజేసి వారి అందరి నిర్ణయం మేర చదళ్ళ గ్రామం నీటి సంఘాల ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థి ఆర్.చంద్రా రెడ్డిని ప్రెసిడెంట్‌గా వైస్ ప్రెసిడెంట్‌గా జి.రాజారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు వెంకట రెడ్డి, సుధాకర్ రెడ్డి జనసేనా కార్యకర్తలు జయపాల్ రెడ్డి, భాస్కర రెడ్డి, వెంకటరమణ, రెడ్డి శంకర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, నాగరాజ, వెంకట రెడ్డి, సలీం భాష, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ స్క్రీన్ ప్రొజెక్టర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: పాతపాటి సుబ్రహ్మణ్యం శతాబ్ది ఉత్స వాల్లో భాగంగా గూడూరు పట్టణంలో ని సరస్వ తీ శిశు మందిరంలో ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ ప్రొజెక్టర్ ను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. పాఠశాల అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ముందుగా సరస్వతి విగ్రహానికి పూజలు నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ సుబ్రహ్మణ్య హ్మణ్యం శతాబ్ది ఉత్సవాల భాగంగా వారి కుటుంబ సభ్యులు శ్రీ కంటి రామ్మోహన్ రావు పాఠశాలలో ఆధునిక ప్రొజెక్టరును ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు బాగా చదువు కొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. పాఠశాలకు నా వంతుగా లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లసిరి గోపాల్ రెడ్డి, డాక్టర్ జనార్దన్ రెడ్డి, పురుషోత్తం, బిల్లు చెంచు రామయ్య, సనత్ కుమార్ రెడ్డి, ఎస్ఎల్ఎన్ బాబు, పాదర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త కన్నలిలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్రీయ సేవా సమితి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, శ్రీ వెంకటేశ్వర మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం తొట్టంబేడు మండలం కొత్తకన్నలిలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విచ్చేసిన రాస్ సంఘాల మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్లకు సంబంధించి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కే.సునీత మాట్లాడుతూ... మహిళల్లో సంభవించే వివిధ రకాల క్యాన్సర్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు, నివారణోపాయాల గురించి వివరించారు. ఈ శిబిరంలో అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ కే. సునీత, డాక్టర్ ఈ. లావణ్య, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు డాక్టర్ అఖిల, బిందు, పూజ, దివ్యశ్రీ, సిబ్బంది ముని పుష్ప, రాస్ మహిళా వాణి ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేష్, ఫీల్డ్ ఆఫీసర్లు వినోద్, ముఖేష్, నాగలక్ష్మి, విజయలక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

తొమ్మిది తాగునీటి సంఘాల చైర్మన్లు ఏకగ్రీవం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని మహేశ్వరి చెరువు ప్రెసిడెంట్ రాజారెడ్డి అలియాస్ బెంగళూరు బాబు కాటి పేరిభగీరథ చెరువు ప్రెసిడెంట్ కిరణ్ కుమార్ శెట్టిపేట దేవమ్మచెరువు ప్రెసిడెంట్ వీరభద్రయ్య కొండా మరి భోగి కొండ గంగమ్మ చెరువు ప్రెసిడెంట్ కే శ్రీనివాసులు కొండయ్య గారి పల్లి కోనేటి రామస్వామి చెరువు ఈ నరసింహ రాజు చారాల మహాత్మా గాంధీ చెరువు శాంతమ్మ దుర్గ సముద్ర గంగా గుటకపల్లి చెరువు ఎస్ సయ్యద్ ఖాన్ చౌడేపల్లి చౌడేశ్వరి అమ్మ చెరువుకు ప్రకాష్ ఎల్లమ్మ చెరువుకు భాస్కర్ రెడ్డి చైర్మన్గా ఏకీభవం అయినట్లు తాగునీటి సాగునీటి సంఘ అధికారి భరత్ తెలిపారు మండలంలో పోలింగ్ అధికారులు సచివాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పకడ్బందీగా నిర్వహించారనితెలిపారు.

ఆర్‌సి పురంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

12 చెరువులకు అధ్యక్ష, ఉపాధ్యక్ష సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో సాగునీటి చెరువులకు శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. రామచంద్రాపురం మండలంలోని 12 చెరువులకు శనివారం ఉదయం ఎన్నికల అధికారులు ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. 12చెరువులకు గాను 72 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో ఒకరిని అధ్యక్షులుగా, మరొకరిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. తహసీల్దార్ కే.వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరా, ఇరిగేషన్ ఏఈ ఎత్తి రాజులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.స్థానిక ఎస్సై రామాంజనేయులు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుపల్లి చెరువుకు అధ్యక్షుడు పచ్చార్ల జగదీష్, ఉపాధ్యక్షుడు నేననూరు గంగయ్య, పిల్లారికోన చెరువుకు అధ్యక్షులు దొంగర కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు తానికొండ భాస్కర్ నాయుడు, సంకట ముద్దలకోన చెరువు అధ్యక్షుడు కుప్పస్వామి నాయుడు, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, తీట్రకోన చెరువు అధ్యక్షులు నాదముని రెడ్డి, ఉపాధ్యక్షుడు మునిరత్నం నాయుడు. అమ్మగారి చెరువు అధ్యక్షులు పులిపాటి మధుసూదన్, ఉపాధ్యక్షులు కే.నీరజ, రాయల చెరువు కే.అర్జున్ నాయుడు, ఉపాధ్యక్షుడు త్యాగరాజులు, పులిట్ల వాగు చెరువు అధ్యక్షులు తులసి బాబు నాయుడు, ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, కోడి చెరువు అధ్యక్షురాలుగా లెక్కల మల్లేశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలుగా కస్తూరమ్మ, కుప్పం బాదూరు చెరువు అధ్యక్షుడు వై.దొరస్వామి నాయుడు, ఉపాధ్యక్షుడు పి.నరసింహులు అన్నా స్వామి గంట చెరువు అధ్యక్షుడు డి.శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షుడు జై భాస్కర్ రెడ్డి, బొప్పరాజు పల్లి చెరువు అధ్యక్షుడు, జే.హనుమంతయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు యారం. రామకృష్ణారావు, గుండాల వంక చెరువు అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు క్రిష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన బీజెపి నాయకులు నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులను దృశ్యాలువులతో ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి.బిందు మాధవి, ఎన్ చిన్నబాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.తిరుమలరెడ్డి, సి.జనార్దన్ చౌదరి, వెంకట ప్రసాద్, బండి విజయ్ కుమార్, బాదూరు కోటేశ్వర్ రెడ్డి, కోరా హరి ప్రసాద్, కే.నరసింహారెడ్డి, రామిరెడ్డి జెడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం : న్యాయమూర్తి శ్రీనివాస నాయక్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస నాయక్ పిలుపునిచ్చారు. 'బాల్య వివాహాలు అరికడదాం... బాల బాలికలకు బాసటగా నిలుద్దాం' అనే పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస నాయక్ మాట్లాడుతూ... బాల్యవివాహాల వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. బాల్య వివాహాలను అరికట్టి... బాలికల వికాసానికి కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల వ్యతిరేక పోరాట సమితి చేస్తున్న కృషిని న్యాయమూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెందమామల కోటయ్య, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్, న్యాయవాది మల్లికార్జున్, సుబ్రహ్మణ్యం, వేణు, చెంచురామిరెడ్డి, ఈశ్వరయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

16న మహతిలో 'పడమటి గాలి' నాటక ప్రదర్శన

విశాలాంధ్ర-తిరుపతి: డిసెంబర్ 16 సోమవారం సాయంత్రం 6 గంటలకు తిరుపతి మహతిలో ప్రదర్శిస్తున్న 'పడమటి గాలి' రైతులు చూడాల్సిన అపూర్వ నాటకం అని తెలుగుభాషోద్యమ సమితి నేతలు తమటం రామచంద్రారెడ్డి, నాదెండ్ల శ్రీమన్నారాయణ, రమేష్ బాబు అన్నారు. శనివారం ఉదయం నాటక ప్రదర్శన కరపత్రాలను రామచంద్రా పురం, వెంకటరామాపురం, నెన్నూరు, నడవలూరు, మిట్టూరు, సి.రామాపురం, దుర్గ సముద్రం, చిగురువాడ, తనపల్లి గ్రామాల రైతులకు పంచిపెట్టారు. వ్యవసాయ రంగంలోని సంక్షోభాన్ని, రైతు జీవితంలోని కష్టాలు, కన్నీళ్లను కళ్ళకు కట్టిన నాటకం కనుకనే సమితి రైతులకు ప్రత్యేకంగా ఆహ్వానం పలుకుతున్నామని ప్రకటించారు.

ప్రదీప్ కుమార్‌కు టిడిపి నేతల సత్కారం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణం దలవాయి అగ్రహారం చెరువు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన ప్రదీప్ కుమార్‌ను పలువురు టిడిపి నేతలు సత్కరించారు. ఎన్నికలు నిర్వహించిన పట్టణంలోనే మెయిన్ స్కూల్ వద్ద టిడిపి మండలా ధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పరమశివం, శశిమోహన్ నాయుడు, మురళి (కోళ్ల చిన్న), ప్రభాకర్ రెడ్డి, సురేంద్ర, కృష్ణ తదితరులు నూతనంగా ఎన్నికైన ప్రదీప్ కుమార్‌కు పూలమాలవేసి సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో శనివారం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో టిడిపి మద్దతు దారులే విజయకేతనం ఎగరవేసారన్నారు. ఒప్పందం లో భాగంగా రాజగోపాలపురం సాగునీటి సంఘం జనసేనకు కేటాయించడంతో అది కూడా గెలుపొందా మన్నారు. సాగునీటి సంఘాల ఎన్నికలు ముగియడంతో ఇకపై చెరువులకు మహర్దశ రానున్నట్టు చెప్పారు.

పుత్తూరు చెరువు సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ పరిధి లోని పుత్తూరు చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి ఎస్.కోదండయ్య తెలిపారు. ఈ ఎన్నికల్లో పుత్తూరు చెరువు ఆయకట్టు ఛైర్మన్‌గా బి.సి. శ్రీనివాసులు వైస్ ఛైర్మన్‌గా ఎన్.వినోద్ శంకర్ సభ్యులుగా పి.పిల్లంజి, కోట నాగేశ్వరరావు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎస్.కోదండయ్య తెలిపారు. వీరిని పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షుడు, 22వ వార్డు కౌన్సిలర్ గాలి జీవరత్నం నాయుడు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బి.ఆర్.యుగంధర్ అభినందించారు.ఎమ్మెల్యే కృతజ్ఞతలు పుత్తూరు చెరువు ఆయకట్టు ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా తమను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు కృషి చేసిన నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పుత్తూరు కూటమి సభ్యులకు ధన్యవాదాలు తెలియజే స్తున్నట్లు బి.సి.శ్రీనివాసులు, ఎన్.వినోద్ శంకర్ తెలిపారు.

జేసిఎస్ కన్వీనర్ రాకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వేడుకలు జరిగాయి. కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత వేలూరు రాకేష్‌కు పెద్ద ఎత్తున పార్టీ రంగులతో ఆమర్చిన కేకును కట్ చేసి జాతీయ చిత్రపటాన్ని అతనికి బహుమానంగా బహూకరించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యకర్తలకు యువతకి భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. అనంతరం రాకేష్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున కృషి చేస్తానన్నారు. రానున్న పంచాయతీ, సంస్థాగత ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కొత్త ప్రణాళికలతో కృషి చేస్తానన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ అభివృద్ధి కొరకు యువ రక్తాన్ని ప్రోత్సహిస్తానన్నారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు శిరసా వహిస్తూ కృతజ్ఞుడనై నడుచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, మాజీ సర్పంచ్ గురవయ్య, సర్పంచ్ ప్రసాద్, ప్రసాద్ పాల్, సిద్దేశ్వర్, కిరణ్ యాదవ్, వెంకటేష్, పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

పిఇఎస్‌లో చిన్నపిల్లల శ్వాస కోశ వ్యాధి సంక్రమణపై అవగాహన

విశాలాంధ్ర-కుప్పం: పిఇఎస్ ఆసుపత్రి మరియు వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 14 వ తేదీ శనివారం వైద్య కళాశాల డీన్ మరియు ప్రిన్సిపాల్ డా. కృష్ణా రావు, మరియు మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రహ్మణ్యం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన వైద్యులచే చిన్నపిల్లల్లో తరచుగా కలుగు శ్వాసకోశ ఇబ్బందులు మరియు నివారణ చర్యలు గురుంచి అవగాహనా కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ శ్వాసకోశ సమస్యలను తాత్కాలిక మరియు దీర్ఘకాలిక లక్షణాలను గమనించి చర్యలు తీసుకోవాలని మరియు ఎక్కువ సేపు ఆయాసం దగ్గు, నెమ్ము, పొట్ట ఎగరేయడం వంటి లక్షణాలను గమనించి వాటికీ అవసరమైన రక్త పరీక్షలు,ఎక్స్-రే, సి.టి, ఎచ్ ఆర్ సి టి స్కాన్ వంటి వైద్య పరీక్షలను నిర్వహించడం ద్వారా ద్వారా శ్వాసకోశ ఇబ్బందులు బయటపడుతుందని తద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చునని తెలియజేసారు అలాగే చల్లని వాతావరణం, ఎలర్జీ బ్యాక్టీరియా వల్ల అధికంగా నిమోనియా ఇన్ఫెక్షన్ కలుగుతుందని 7 సంవత్సరాల పిల్లలలో తరచుగా ఉబ్బసం వ్యాధివల్ల కలుగు లక్షణాలను కనుగొని వాటికీ తగు నివారణ చర్యలు తీసుకోవాలని తెలియజేసారు .మరియు తల్లిదండ్రులు తమయొక్క పిల్లల వ్యాధి లక్షణాలు అనగా ఎక్కువగా ఆయాస పడటం, దగ్గు, జ్వరం, ముఖం రంగు మారడం మొదలగు లక్షణాలను గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమములో డీన్ మరియు ప్రిన్సిపాల్ డా. కృష్ణా రావు, మెడికల్ సూపరింటెండెంట్ డల్. సుబ్రమణ్య చిన్నపిల్లల విభాగాధిపతి డా.రాజేంద్ర నాయుడు, రేడియాలజీ ప్రొఫెసర్ డా.వెంకటరమణ, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్లు డా.శ్రీధర్, డా.మోహన్ రూప, మత్తు వైద్యులు డా.మోహన్ వివిధ ప్రాంతాలనుండి విచ్చేసిన వైద్యులు పాల్గొన్నారు.

నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-రామకుప్పం: మండల వ్యాప్తంగా నీటి వినియోగదారుల ఎన్నికల లో అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా శనివారం మండల వ్యాప్తంగా నీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షుల తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్ను కవడం జరిగిందని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి వినియోగదారుల సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షుల తో పాటు కార్యవర్గ సభ్యుల ఎన్నికల నిర్వహణకు శనివారం ఆయా గ్రామాలకు సంబంధించిన సభ్యులు నామినేషన పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు అయితే ఎన్నికలకు సంబంధించి పోటీ లేకపోవడంతో నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఎన్నికల అధికారి ఏకగ్రీవంగా ప్రకటించారని తెలిపారు అనంతరం ఏకగ్రీవంగా నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన రామకుప్పం పెద్ద చెరువు కు పద్మనాభరెడ్డి మరియు ఉపాధ్యక్షులు సిద్ధప్ప గౌడు తదితరులు మాట్లాడుతూ చెరువుల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామన మండలంలో చెరువుల పరిరక్షణకు సాగునీటి సంఘాల ద్వారా సరిహద్దులు గుర్తించి చెరువులను ఆక్రమణకు గురికాకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన వారికి మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో పూల మాలలు వేసి దుశ్శాలువలువతో ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, సీతాపతి చిన్నికృష్ణ, చలపతి, నియాజ్, మహమ్మద్ రఫీ, ఆదిల్ బాషా, మంజునాథ్, శంకరప్ప, సురేష్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లేపల్లి నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: శనివారం జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో మండలంలోని నెల్లేపల్లి చెరువు ఆయకట్టు నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం అయింది చైర్మన్‌గా కెసి సుబ్రమణ్యం వైస్ చైర్మన్‌గా ఎస్ మోహన్ సభ్యులుగా అంజయ్య సుబ్రహ్మణ్యం కృష్ణయ్య శ్రీనివాసులు ఏకగ్రీవం అయ్యారు వీరిని తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా యాదవ సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పుష్ప రాజ్ దేవరాజుల నాయుడు అభినందించారు తర్వాత మీరు మాట్లాడుతూ ఎన్నిక ఏకగ్రీవం చాలా సంతోషంగా ఉందని మీరు అన్నారు.

నీటి సంఘాల ఎన్నికలు అపహాస్యం

వైఎస్ఆర్సిపి నాయకులు ఎన్నికల బహిష్కరణ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: నీటి సంఘాల ఎన్నికలు తెలుగుదేశం ప్రభుత్వం అపహాస్యం చేస్తున్నదని వైఎస్ఆర్సిపి నాయకులు సత్యవేడు నియోజకవర్గ జేసిఏస్ కన్వీనర్ వేలూరు రాకేష్, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు నీటి సంఘాల ఎన్నికల పై విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో నీటి సంఘాల ఎన్నికలను బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నట్లు జగన్ ప్రకటించారు. ఆయన పిలుపుమేరకు మండలంలో జరుగుతున్న నీటి సంఘాల ఎన్నికలకు నిరసన తెలియజేస్తున్నామన్నారు. నీటి సంఘాల ఎన్నికల ప్రక్రియ గ్రామాలలో దండోరా ద్వారా ప్రకటించకుండా, ఎన్నికల ఓటరు లిస్టు ఓటర్ దారులకు చూపించ కుండా, రహస్యంగా ఎన్నికలు జరపడం ఇది ప్రజాస్వామ్యానికి విడ్డూరం అన్నారు. నో డ్యూ సర్టిఫికెట్లు గ్రామస్థాయిలో ఇవ్వకుండా ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులతో కలిసి అప్రజాస్వామికంగా ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కూటమి పాలనకు వ్యతిరేకంగా రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలుస్తున్నామన్నారు. రాష్ట్రంలో కూటమి నేతలు అడుగడుగునా అధికార దర్పం ప్రదర్శించారన్నారు. సాగు నీటి సంఘాల ఎన్నికల కోసం టీడీపీ నేతలు కుయుక్తులు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలను సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులు, పోలీసులపై ఉందన్నారు. అధికార పార్టీ నేతలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నియంతృత్వ పోకడలు సరికాదన్నారు. అందుకే తాము ఈ ఎన్నికల్ని బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రసాద్, మాజీ సర్పంచ్ గెడితొట్టి గురవయ్య, యనమల ప్రసాద్ పాల్, మాజీ ఎంపీటీసీ దేవత సంజీవయ్య, మంగయ్య, యువకులు పాల్గొన్నారు.

చెరువు సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-పిచ్చాటూరు: రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సాగునీటి సంఘాల ఎన్నిక పిచ్చాటూరు మండలం పరిధిలో వేలూరు గ్రామ పంచాయతీలో ఆరనియర్ ప్రాజెక్టు కు సంబంధించి తిరుపతి పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు కె.సతీష్ నాయుడు, పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్.తిరుమలై రెడ్డి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నికైన -2 (వేలూరు) చైర్మన్ పులిప్పాడు బాలాజీ నాయుడు, వైస్ చైర్మన్ రవి, గజసింగరాజపురం మైనర్ ఇరిగేషన్ అధ్యక్షులు గోవిందస్వామి నాయుడు, ఉపాధ్యక్షులు బాల కృష్ణ, కారూరు మైనర్ ఇరిగేషన్ అధ్యక్షులు టీ.చంద్రా రెడ్డి, ఎస్.ఎస్.బి.పేట మైనర్ ఇరిగేషన్ అధ్యక్షులు డిల్లి రెడ్డి, ఉపాధ్యక్షులు రమేష్, వెంగలత్తూరు మైనర్ ఇరిగేషన్ అధ్యక్షులు ధనపాల్, శ్రీరామాపురం సుబ్రమణ్యంని సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం లింగమనాయుడు పల్లి సమీ పంలో పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎస్.బషీర్ (33) అనే యువకుడు దుర్మరణం చెందాడు. తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన నాగూర్ కుమారుడు బషీర్ అనే యువకుడు తమ సమీప బంధువులు చనిపోవడంతో నాయుడుపేటకు తన ద్విచక్ర వాహనం లో బయలు దేరాడు. ఇతడు లింగమనాయుడుపల్లి సమీపానికి వెళ్లగానే రోడ్డుపై ఉన్న రోలర్‌ను వేగంగా ఢీ కొన్నాడు. ఈ ఘటనలో బషీర్ అక్కడకక్కడే దుర్మరణం చెందాడు. ఈ ఘటనపై తొట్టంబేడు పోలీసులు కేసు నమోదు చేశారు. బషీర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రికి తరలించారు.

లోక్ అదాలత్‌లో 18 కేసుల పరిష్కారం

విశాలాంధ్ర-వి.కోట: వి.కోట అర్బన్ పోలీసు స్టేషన్‌కు సంబంధించిన పద్దెనిమిది కేసులను పలమనేరు జే.ఎఫ్. సి.ఎం కోర్టులో లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైనట్లు స్థానిక అర్బన్ సిఐ సోమశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం ఇన్చార్జ్ న్యాయమూర్తి ఎదుట ఈ కేసులకు సంబంధించిన విరుపక్షాలను హాజరు పరిచి వారి అందరి సమ్మతి మేరకు ఈ కేసులను పరిష్కరించినట్లు తెలిపారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని కోటపోలూరు గ్రామ పంచాయతీలోని పెద్దన్న చెరువుకు సంబంధించి ఆయకట్టు 1వ తూము నీటిపారుదలకు వెలుగు నాగరాజు, (బీజేపీ), 2వ తూము నీటిపారుదలకు అభ్యర్థి ముచ్చకాల రమణయ్య, (తెలుగుదేశం పార్టీ) 3వ తూము కు సంబంధించి అభ్యర్థి బద్దిపూడి మృత్యుంజయ రెడ్డి, (జన సేన పార్టీ) లను కూటమి ప్రభుత్వం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారి వారి పార్టీ నాయకులు బలపర్చిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎంపిక చేసినందుకు గ్రామ రైతులు కు జనసేనా పార్టీ రూరల్ నాయకులు వల్లూరు రాజ అభినందనలు టెలియజేసినారు.

9 చెరువు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-చౌడేపల్లి: చౌడేపల్లి మండలం లోని 9 చెరువు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా చైర్మన్ లను కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ తెలుగుదేశం అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి వారిని ప్రత్యేకంగా అభినందించారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్లు తెల్లనిల్లపల్లి గ్రామంలో మర్యాదపూర్వకంగా రమేష్ రెడ్డిని కలుసుకొని సన్మానం చేశారు.

శిస్తులు కట్టించుకోలేదని రైతుల నిలదీత

విశాలాంధ్ర-బాలాయపల్లి: మండలంలోని 22 ఆయకట్టు చెరువులకు అదికారులు సాగు నీటి సంఘం ఎన్నికలు నిర్వహించారు. శనివారం జరిగిన ఎన్నికలలో పాల్గొనేందుకు మన్నూరు, గొట్టికాడు గ్రామాల్లోని రైతులు సిద్ధం కాగా రెవెన్యూ అదికారులు శిస్తులు కట్టించుకోకపోవడంతో మన్నూరులో పోటీ విరమించుకోగా గొట్టికాడులో శిస్తులు కట్టించుకోకపోవడంపై రైతులు అదికారులను నిలదీశారు. విఆర్‌వో జయశంకర్ రెడ్డి అధికార పార్టీ నాయకులు చెప్పిన వారికి రహస్యంగా శిస్తులు కట్టించుకుని మిగిలిన రైతులకు శిస్తులు శనివారం మధ్యాహ్నం వరకు కట్టించుకుంటానని చెప్పి ఇప్పుడు మాట మారుస్తున్నారని రైతు వెందోటి హరికృష్ణారెడ్డి తో పాటు మిగిలిన రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.శిస్తులు కట్టించుకుని ఎన్నికలు నిర్వహించకుండా ఏకపక్షంగా రాసుకునేందుకు గ్రామంలో దండోరా వేయడం ఎందుకని ఎద్దేవా చేశారు. రైతుల ఎక్కువగా ఉండడంతో భారీ పోలీసు బందోబస్తు నడుమ ఎన్నిక నిర్వహించారు. గొట్టికాడు మినహా మిగిలిన చోట్ల ప్రశాంతంగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల నిర్వహణాదికారి జావీద్, ఎస్సై కామినేని గోపి తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర-వి.కోట: మండల పరిధిలోని చెరువులకు శనివారం సాగునీటి సంఘాల ఎన్నికలు జరిగాయి. ప్రశాంతంగా ఏకగ్రీవంగా ముగిసిన ఈ ఎన్నికల్లో వి. కోట మేజర్ పంచాయితీ లోని కీలపల్లె, బైరుపల్లె గౌండ్ చెరువు, చింతల ఎల్లారం చెరువులకు ఎన్నికల అధికారులు మండల వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి, ఉద్యాన శాఖాధికారి లక్ష్మి ప్రసూనల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో అన్నిచోట్ల టిడిపి మద్దతు దారులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వి.కోట కీలపల్లి చెరువు అధ్యక్షులుగా కేశవులు, ఉపాధ్యక్షులుగా శంషాద్ బేగం, చింతల ఎల్లాగరం చెరువుకు అధ్యక్షులుగా ఎం.జే.చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసరెడ్డి, బైరుపల్లె ఆయకట్టు దారుల సంఘం అధ్యక్షులుగా సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా సురేంద్ర గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే ప్రతి చెరువుకు ఆరుగురు ఆయకట్టు దారుల సభ్యులను ఎన్నుకొని వారిలో అధ్యక్ష ఉపాధ్యాయులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కాగా నూతన కమిటీగా ఎన్నికైన సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సభ్యులకు మండల టిడిపి అధ్యక్షుడు రంగనాథ్ ఎ.ఎం.సి మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి రాంబాబులు ఇతర అభినందనలు తెలియజేశారు.

వెంకట్రాయులును అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు రూరల్ మండలం పరిధిలోని గూళూరు చెరువు ఆయకట్టు నూతన చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎస్.వెంకట్రాయులును నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అభినందించారు.శనివారం తిరుపతిలోని ఆయన నివాసంలో నూతనంగా ఎన్నికైన ఆయకట్టు సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన్ను సన్మానించారు. ఆయకట్టు చైర్మన్‌గా ఎస్.వెంకట్రాయులు, వైస్ చైర్మన్‌గా కె.క్రిష్ణయ్య, సభ్యులుగా గురవయ్య, సుబ్రమణ్యం, భూపతి, మునిరామయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తడుకు సర్పంచ్ వెంకటేష్ అలియాస్ బొబ్బిలి యాదవ్, పుత్తూరు రూరల్ మండల మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, టీడీపీ సీనియర్ నాయకులు భాస్కర్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

కమ్మకొత్తూరు ఆయాకట్టు అధ్యక్షుడిగా రమేష్‌నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని కమ్మకొత్తూరు ఆయకట్టు అధ్యక్షుడిగా రమేష్‌నాయుడు ఎన్నికయ్యారు. సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలలో భాగంగా నిర్వహించిన కమ్మకొత్తూరు ఆయాకట్టుకు శనివారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా రమేష్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా కె.బలరామ నాయుడు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా చిరంజీవి, పి. శ్రీనివాసులు, ఎం.శంకరయ్య ఆచారి, టి. భాస్కర్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ నాయుడు మాట్లాడుతూ కమ్మకొత్తూరు ఆయకట్టు పరిధిలో ప్రతి రైతు సమస్యల పరిష్కారానికి, ఆయకట్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, ఆయకట్టు పరిధిలో పూర్తి స్థాయిలో నీరందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగినేని చెంచయ్య నాయుడు బూత్ ఇన్చార్జి బాబు నాయుడు, తెలుగుదేశం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలు 8 సంఘాలు ఏకగ్రీవం

3 సంఘాలుకు ఎన్నికలలు లేవు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలో నీటి సంఘాల ఎన్నికలు శనివారం జరిగాయి, 12 నీటి సంఘాల ఎన్నికలుకు 8 నీటి సంఘాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి, మూడు నీటి సంఘాలకు వాయిదా పడింది. కూటమి ప్రభుత్వం వచ్చిందంటే అన్నీ మారాల్సిందే.. నిబంధనల మేర జరగాల్సిందే..గత ఐదేళ్లు నీటి సంఘాల ఎన్నికల ఊసేలేదు. దీంతో రైతుల తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు అయింది. ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయాలు తీసుకున్నాయి. ఎన్నికలు జరగాలని అమలు చేసింది. ఈ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఉదయం 8 గంటల నుంచి ప్రాదేశిక సభ్యుల ఎన్నిక ప్రక్రియ జరుగుతుంది. 3 గంటల నుంచి ప్రెసిడెంట్, వైస్ వైస్ ప్రెసిడెంట్ లను ఎంపిక ప్రక్రియ చేపడుతారు. ఈ నీటి సంఘాలు ఎన్నికలు ఉదయం 8 నుంచి 1 గంట వరకూ ప్రాదేశిక సభ్యుల ఎన్నికున్నారు, సాయంత్రం 3 నుంచి 5 గంటల్లోపు నీటి సంఘాల ప్రెసి డెంట్, వైస్ ప్రెసిడెంట్లను ఎన్నుకున్నారు, ఎన్నుకున్న వారిలో 8 నీటి సంఘాలు ఏకగ్రీవంగా వీటిలో నెలావాయి, కారణి, పార్లపల్లి, కాటూరు, కొత్తపాలెం, కణమనంబేడు, కంచన పుత్తూరు, కల్లివెట్టు, ప్రాదేశికాలు ఏకగ్రీవంగా ఎంపిక జరిగింది. పల్లమాల పోటీ జరగడంతో కాస్త ఆలస్యం అయ్యే సూచనలు కనబడుతున్నాయి, ఎన్నికలు జరగని నీటి సంఘాలు కరకంబట్టు, టీసీ నామినేషన్ వేయలేదు, నీర్పాకోట నీటి సంఘం వివాదాస్పదంగా వాయిదా పడింది, జంబు గోళం లో ఆరు నీటి సంఘాలకు, మూడు సంఘాలు ఏకగ్రీవమయ్యాయి, మూడు సంఘాలు లకు ఎన్నికలు జరగలేదు దీంతో ఈ మూడు నీటి సంఘాలు ఎన్నికలకు వాయిదా వేశారు, గెలిచిన నీటి సంఘాల నాయకులు ఈ నెల 17న డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు. తర్వాత ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారు. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఎన్నికలు ఉంటాయి. మొదట టీసీలను రైతులు ఎన్నుకుంటారు.టీసీ సభ్యులు నీటి సంఘాల ప్రెసిడెంట్, ఇతర కమిటీని ఎన్నుకుంటారు.వీరు డిస్ట్రిబ్యూటరీ కమిటీని ఎన్నుకుంటారు. ఈ కమిటీలు జిల్లా స్థాయిలో ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారు. ఇరిగేషన్ అధికారులు వివరించారు.

తొన్నంబట్టు, అంబికాపురం ఆయకట్టు ప్రెసిడెంట్ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-వరదయ్య పాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి సంఘాల ఎన్నికలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచనల మేరకు మాజీ జడ్పీటీసీ తనయుడు టీడీపీ సీనియర్ నాయుడు కరుణాకర్ నాయుడు, మండలం టీడీపీ ప్రెసిడెంట్ యుగంధర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి నిర్మల్, నాగరాజు మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వరదయ్యపాలెం మండలంలో ని తొన్నం బట్టు చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్‌గా, కె భాస్కర్ నాయుడు, వైస్ ప్రెసిడెంట్‌గా దసరా గురు ప్రసాద్ డైరెక్టర్లు కె.భాస్కర్ నాయుడు, మునస్వామి, రాజ, ఆర్ భాస్కర్ నాయుడు, అంబికా పురం చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్‌గా కె.రమేష్, వైస్ ప్రెసిడెంట్ పి.మాధవ నాయుడు, డైరెక్టర్ లు కె సుబ్రహ్మణ్యం రాజు, టీ మోహన్ శెట్టి, కె కుమార్, వై సుందర్ రెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, .వీరికి పలువురు రైతులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు మరియు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సాయిబాబా, కుమార్, డి.వెంకటేష్, దాము నాయుడు, మహేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘం ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా ఎన్నికైన బేటప్ప నాయుడు

విశాలాంధ్ర-కుప్పం: ఓ యన్ కొత్తూరుచెరువు నీటి వినియోగదార ఎన్నికల్లో ప్రెసిడెంట్ గా పి.బేటప్ప నాయుడు, వైస్ ప్రెసిడెంట్ గా జి.ప్రభ ని ఏకగ్రీవంగా ఎన్ను కో వడం జరిగింది. తెదేపా నేతలు తెలిపారు. రైతుల అభివృద్ధికి కమిటీ ఎప్పుడు కట్టుబడి వైంటుందన్నారు. ఈ ఎన్నికలలోమండల పార్టీ ప్రెసిడెంట్ టీ ఎమ్ బాబు, మాజీ జెడ్పిటిసి బేటప్ప నాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ చంద్రశేఖర్, మాజీ ఎంపిపి రాజు, తెదేపా నేతలు హేమాంబర్ గౌడు, సుబ్బు, గోపాల్, ప్రకాష్ సత్యప్ప గ్రామస్తులు పాల్గొన్నారు.

బండారుపల్లి సాగునీటి సంఘం చైర్మన్‌గా కృష్ణవేణిమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, బండారుపల్లి గ్రామం సాగునీటిసంఘంకు జరిగిన ఎన్నికల్లో సంఘం చైర్మన్‌గా కృష్ణవేణిమ్మ, వైస్ చైర్మన్‌గా లీలావతి ఎన్నికయ్యారు. బండారుపల్లి గ్రామం సాగునీటిసంఘం ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో టి.కృష్ణవేణిమ్మ చైర్మన్‌గా, టి.లీలావతి వైస్ చైర్మన్‌గా, డైరెక్టర్లుగా ఎం.మునస్వామి యాదవ్, పి.వెంకట్ రెడ్డి, ఎల్.హరినాథ్ ఆచారి, పి.అంకిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులతో కలిసి వారికి రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి డిక్లరేషన్ లను అందించారు. ఎన్నికల అధికారి ముని రాజా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ శివశంకర్ రెడ్డి యాదవ్, పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, చిరంజీవులు, భక్తి రెడ్డి, దామోదర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్కుర్తి నీటిసంఘం అధ్యక్షుడిగా రాఘవరెడ్డి ఎన్నిక

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అక్కుర్తి గ్రామపంచాయతీ చెరువు ఆయకట్టుకు శనివారం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షులు, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా పోలిరెడ్డి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులుగా కటారి సురేంద్ర ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా అక్కుర్తి వెంకటేశ్వర్లు, సింగమాల సుబ్రహ్మణ్యం, గుణకల నాగరాజు, దొడ్ల మునిగి రాగవులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా అక్కుర్తి గ్రామపంచాయతీ చెరువు ఆయకట్టు అధ్యక్షులు పోలిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ ఆయకట్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, ఆయకట్టు పరిధిలో పూర్తి స్థాయిలో నీరందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

ఆర్కే విబి పేట పంచాయతీకి కృషి చేస్తా

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కే వి బి పేట పంచాయతీని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హామీ ఇచ్చారని టిడిపి యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి ఢిల్లీ బాబుచెప్పారు. శనివారం చెన్నైలో కలిసి పంచాయతీ సమస్యలపై వివరించడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను సాలవుతో సన్మానించారు పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు నాగభూషణ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు చంగల్ రాయులు,,ముని, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పునాది బలంగా ఉంటే మంచి ఫలితాలు సాధించవచ్చు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు భాషా, గణితంలో పునాది బలంగా ఉంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించగలరని స్టేట్ అబ్జర్వర్ అపర్ణ వెల్లడించారు. శనివారం మండలంలోని మేడ్ స్కూల్లో జరుగుతున్న ఆరు రోజుల శిక్షణా ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అసిస్టెంట్ అకాడమిక్ మానిట రింగ్ ఆఫీసర్ మధు మాట్లాడుతూ నేర్చుకున్న అంశాలన్నింటినీ తరగతి గదిలో అన్వాయించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ క్రమంలోనే టి.ఎల్.ఎం మేలా నిర్వహించి ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ సర్టిఫికెట్స్ ని అబ్జర్వర్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కేఆర్పీలు, డిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయ్యగారి అనుచరుడి కోసమే మాజీ ఎమ్మెల్యే బరితెగింపు

- అధికారంలో ఉండగా ఏడు కోట్ల ప్రభుత్వ నిధులు
- ఆయన వ్యాపార అభివృద్ధి కోసం రోడ్డు విస్తరణ
- బాగున్న రోడ్డు మీద గ్రావెల్ తోలి తూతూ మంత్రంగా పనులు
- ఇప్పటికీ ప్రమాదరకంగా రోడ్డు
- అప్పట్లో దీనిపై సంచలన కథనాన్ని ప్రచురించిన 'విశాలాంధ్ర'

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నిజమే ఒక మంచి పనిచేస్తే ప్రజలు పది కాలల పాటు గుర్తు పెట్టుకుంటారు.. ఎన్నాళ్లు పాటు అయినా ఆదరిస్తారు..కానీ అదే పని తమ సొంత స్వార్థం కోసం చేసి ప్రజధనాన్ని దుర్వినియోగం చేస్తే ప్రజలు కాదు కదా దేవుడు కూడా క్షమించడు.. శ్రీకాళహస్తి పట్టణంలో నేడు అదే జరిగింది. మాజీ ప్రజాప్రతినిధి ఆయన జేబు నింపుకోవడానికి తన అనుచరుడు అభివృద్ధి కోసమని ప్రభుత్వ నిధులు అక్షరాలా రూ.7కోట్లు వృధా చేసి ఆయన జేబు నింపుకున్నారనే విమర్శలున్నాయి. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రభుత్వ నిధులను వినియోగించి ఉంటే ఈ పాటికి నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలకు చిన్నపాటి శాశ్వత వంతెనలు, రోడ్ల సమస్య తీరివే. కానీ అవేమీ వారికి పట్టలేదు. ప్రజలకు ఉపయోగపడేటివి కాకుండా వారి సొంత అవసరాలకు ఉపయోగపడేవాటిపై శ్రద్ధ చూపించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో స్వర్ణముఖి నది ప్రవహిస్తోంది. నదికి ఇరువైపులా కరకట్ట ఉంది. ఓ మార్గంలో అప్పట్లో భక్తులకు సౌకర్యంగా ఆనాటి మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సహకారంతో ఫ్లడ్‌వాల్ నిర్మించారు. మరో మార్గంలో కరకట్టను స్థానికులు రోడ్డుగా వినియోగించుకుంటున్నారు. కట్టకు ఆనుకుని మాజీ ఎమ్మెల్యే అనుచరుడి ప్రైవేటు అతిథిగృహం ఉంది. ఈ అతిథిగృహానికి ఎక్కువగా భక్తులు రాకపోవడం, ఇక్కడ కరకట్ట తక్కువ లోతులో ఉండటంతో దీన్ని అభివృద్ధితో పాటు తమ జేబులు నింపుకునేందుకు రంగంలోకి దిగాడు. స్వయంగా మాజీ ప్రజాప్రతినిధి ఇక్కడ పార్కులా అభివృద్ధి చేసి సుందరీకరణ చేస్తున్నామని ప్రకటించారు. అప్పట్లో మంత్రుల చేత ప్రారంభోత్సవాలు చేయించారు. అనుకున్నదే తడవుగా సుమారు రూ.7 కోట్ల ప్రభుత్వ నిధులు మంజూరు చేశారు. పార్కు నిర్మాణం సంగతి దేవుడు ఎరుగు ఉన్న రోడ్డు కంటే ఇది మరింత ప్రమాదకరంగా తయారైంది. నాణ్యతకు తుంగలోకి తొక్కి తూతూ మంత్రంగా ఇక్కడ ఫ్లడవాల్‌ను నిర్మించారు. దీనిపై అప్పట్లో ఫిర్యాదులు వచ్చినా నాయకుల ఒత్తిడితో అధికారులు చర్యలు తీసుకోకపోవడమే కాకుండా చక్కగా సహకరించారనే ఆరోపణలున్నాయి. కరకట్ట అప్పటికే ఎంతో చక్కగా ఉన్నా కట్టపై అధికంగా ఎర్రమట్టి తోలి ప్రమాదకరంగా చేసేశారు. రోడ్డుపై మట్టి పనులైనా సక్రమంగా చేశారంటే అదీ లేదు.. తూతూ మంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారు. ఇక అతిథిగృహానికి సమాంతరంగా రోడ్డు వెడల్పు చేశారు. పనులన్ని అత్యంత నాసిరకంగా చేయడంతో కట్టపై తోలిన ఎర్రమట్టి వర్షాలకు చాలా వరకు కొట్టుకుపోయింది. అంతేకాకుండా కట్టకు చివర ప్రమాదకరంగా మారింది. ఎవరైనా ప్రమాదవశాత్తు ఆ మార్గంలో తెలియకుండా అడుగుపెడితే ఏకంగా నదిలోకి వెళ్లిపోయే పరిస్థితి నెలకొంది. మట్టి పనులు నాసిరకంగా చేయడంతోనే ఈ దుస్థితి నెలకొంది. దర్జాగా నిర్మాణాలు సాధారణంగా ఇరిగేషన్ నిబంధనల ప్రకారం నదికి ఇరువైపులా బఫర్ జోన్ ఉంటుంది. ఈ జోన్ దాటి ఎవరూ ఎలాంటి నిర్మాణాలు చేపట్టేందుకు లేదు. ఏదైనా చిన్నపాటి పనులు చేయాలని జలవనరుల శాఖ నుంచి అనమతి తీసుకోవాల్సి ఉంటుంది. సర్వే నెంబరు 218 ప్రకారం సుమారు 60 అడుగుల విస్తీర్ణం ప్రకారం రోడ్డు ఉండాల్సి ఉంది. కానీ మాజీ ఎమ్మెల్యే అనుచరుడు నిబంధనలకు విరుద్ధంగా ఆయన అతిథిగృహం వద్ద రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు చేపట్టారు. రోడ్డును కూడా భారీగా విస్తరించారు. ఈ విషయమై అప్పట్లో విశాలాంధ్ర జాతీయ దినపత్రిక సమాచారం సేకరించి సంచలన కథనం ప్రచురించింది. దీనిపై సదరు పాత్రికేయుడుకు ఎన్నో బెదిరింపులు వచ్చాయి. సొంత అవసరాల కోసం చేపట్టిన ఈ ఏడు కోట్ల నిధులతో పట్టణంలోనే కాకుండా, శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ఉండవచ్చునని అప్పట్లో ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోశాయి. అయినా ఎవరూ పట్టించుకోలేదు. కూటమీ ప్రభుత్వం ఈ పనులపై విచారణ జరిపించాలని పలువురు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

చంద్రబాబుతో ఎస్సీవీ నాయుడు భేటీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును విజయవాడలో శనివారం శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు ఎస్సీవీనాయుడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన టీడీపీ సభ్యత్వ నమోదు.. నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితులను గురించి ముఖ్యమంత్రికి వివరించారు. చంద్రబాబును కలసిన వారిలో టీడీపీ నేతలు గోగినేని భాస్కర్ నాయుడు, సత్రవాడ ప్రవీణ్ ఉన్నారు.

నందిమంగళం చెరువు సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ నందిమంగళం చెరువు సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం ఛైర్మన్ గా డేగల కుశల కుమార్ వైస్ ఛైర్మన్‌గా మునిరత్నం నాయుడు ఎన్నిక మరియు కార్యవర్గ మెంబర్స్ పి.రామచంద్రయ్య, వి.కుమార్ నాయుడు, శ్రీరాములు, మంగయ్య నాయుడు పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నందిమంగళం చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల అధికారి సౌజన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ వైస్ ఛైర్మన్ లను సన్మానించిన ఇ.బాబు నాయుడు, టీ.అంకయ్య, ప్రకాష్, మహేష్, ఈశ్వర్ యాదవ్ అమిర్ జాన్, హేమాద్రి తదితరులు పాల్గొన్నరు.

సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

విశాలాంధ్ర-కోట: మండలంలోని సాగునీటి సంఘాలకు శనివారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 20 సాగునీటి సంఘాలకు గాను 19 తెదేపా మద్దతు దారులు ఏకగ్రీవం చేసుకోగా అల్లంపాడు ఒక్కటి వైకాపా మద్దతుదారుడు పోచారం రాజారాంరెడ్డి ఏకగ్రీవం చేసుకొన్నారు. ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ అధికారులు ప్రత్యేకచర్యలు చేపట్టారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు స్థానిక సబ్ కోర్టు ఆవరణంలో శనివారం నిర్వహించిన జాతీయా లోక్ అదాలత్ విజయవంతం అయిందని సీనియర్ సివిల్ జడ్జి న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ఎస్‌సి రాఘవేంద్ర తెలిపారు. ఇందులో క్రిమినల్ కేసులు సివిల్ ఫ్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరించినట్టు వివరించారు. లోక్ అదాలత్ ప్రిసిడెంగ్ ఆఫీసర్లుగా సీనియర్ సివిల్ ఎస్‌సి రాఘవేంద్ర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వి.గోపాలకృష్ణలు వ్యవహరించారు. లోక అదాలత్ మెంబర్లుగా న్యాయవాదులు ఎం.సంజీవి రాజేష్ ఎ.దీపికలు వ్యవహరించారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు పోలీసులు కక్షి దారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన సాగునీటి సంఘాల ఎన్నికలు

12 చెరువులకు అధ్యక్ష, ఉపాధ్యక్ష సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఉన్న సాగునీటి చెరువులకు సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలోని 12 చెరువులకు శనివారం ఉదయం ఎన్నికల అధికారులు ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. 12 చెరువులకు గాను 72 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో ఒకరిని అధ్యక్షులుగా, మరొకరిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. తహసిల్దార్ కే.వెంకటరమణ, ఎంపీడీవో ఇందిరా, ఇరిగేషన్ ఏఈ ఎత్తి రాజులు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక ఎస్సై రామాంజనేయులు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అనుపల్లి చెరువుకు అధ్యక్షుడు పచ్చార్ల జగదీష్, ఉపాధ్యక్షుడు నేసనూరు గంగయ్య, పిల్లారికోన చెరువుకు అధ్యక్షులు దొంగర కృష్ణయ్య, ఉపాధ్యక్షుడు తానికొండ భాస్కర్ నాయుడు, సంకట ముద్దలకోన చెరువు అధ్యక్షుడు కుప్పస్వామి నాయుడు, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, తీట్రకోన చెరువు అధ్యక్షులు నాదముని రెడ్డి, ఉపాధ్యక్షుడు మునిరత్నం నాయుడు. అమ్మగారి చెరువు అధ్యక్షులు పులిపాటి మధుసూదన్, ఉపాధ్యక్షులు కే నీరజ, రాయల చెరువు కే.అర్జున్ నాయుడు, ఉపాధ్యక్షుడు త్యాగరాజులు, పులిట్ల వాగు చెరువు అధ్యక్షులు తులసి బాబు నాయుడు, ఉపాధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, కోడి చెరువు అధ్యక్షురాలుగా లెక్కల మల్లేశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలుగా కస్తూరమ్మ, కుప్పం బాదురు చెరువు అధ్యక్షుడు వై దొరస్వామి నాయుడు, ఉపాధ్యక్షుడు పి.నరసింహులు అన్నా స్వామి గంట చెరువు అధ్యక్షుడు డి శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యక్షుడు జై భాస్కర్ రెడ్డి, బొప్పరాజు పల్లి చెరువు అధ్యక్షుడు, జే హనుమంతయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు యారం. రామకృష్ణారావు, గుండాల వంక చెరువు అధ్యక్షుడు నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు క్రిష్ణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన బిజెపి నాయకులు నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులను దృశ్యాలువులతో ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, ఎన్ చిన్నబాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి. సి జనార్దన్ చౌదరి, వెంకట ప్రసాద్, బండి విజయ్ కుమార్, బాదూరు కోటేశ్వర్ రెడ్డి, కోరా హరి ప్రసాద్, కే నరసింహారెడ్డి, రామిరెడ్డి జెడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం గ్రామంలో గల వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా దీపోత్సవాన్ని నిర్వహించారు. శనివారం స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించి కార్తీక పౌర్ణమి పరిష్కరించుకొని ఆలయంలోని కొడిస్తంభంపై కార్తీకదీపం, ఆలయం చుట్టూ వెలిగించారు. అనంతరం ఆలయంలో వచ్చిన భక్తులకి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామస్వామి శేఖర్ ముదలి, ఆలయ అర్చకుడు సుధీర్ శర్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

మీడియా స్వేచ్ఛను హరించడం దుర్మార్గం

విశాలాంధ్ర-పలమనేరు: మీడియా స్వేచ్ఛను హరించడం దుర్మార్గమని జాతీయ మానవ హక్కులు మరియు అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డివి మునిరత్నం, పార్థసారథి అభిప్రాయపడ్డారు. అందులో భాగంగా శనివారం పలమనేర్ పట్టణంలో మానవ హక్కుల కార్యాలయము నందు గుర్రం సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జర్నలిస్టుపై దాడిని ఖండిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డిసెంబర్ 13వ తేదీ శుక్రవారం కడప జిల్లా వేముల వద్ద సాగునీటి సంఘం ఎన్నికలు జరుగుతున్న విషయాన్ని న్యూస్ కవర్ చేయడానికి వెళ్లిన సాక్షి మీడియా ప్రతినిధిని అధికార పార్టీ నాయకులు విచక్షణారహితంగా కొట్టి గాయపరచడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. జర్నలిస్టు ఎన్నికలకు ఏమి అంతరాయం కలిగించాడని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని, రక్షణ కల్పించాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ పాలకులు కోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ దాడులకు పాల్పడడం హేయమైన చర్య అని విమర్శించారు. పాలకపక్షమైన, ప్రతిపక్షమైన నిర్వహించే కార్యక్రమాలకు జర్నలిస్టుగా వచ్చి న్యూస్ కవర్ చేసే అర్హత ఉన్నదనే విషయం అవగాహన రాహిత్యం కలిగిన నాయకులు అర్థం చేసుకోవాలన్నారు. జర్నలిస్టులు రాకపోతే న్యూస్ కవర్ చేయడాని ఎవరూ లేరని దిక్కులు చూసే మీరు అలాంటి వారిపై దాడి చేయడానికి ఎలా పూనుకున్నారని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేముల లో జర్నలిస్టుపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని, ఇకమీదట జర్నలిస్టుకు రక్షణ కల్పించి దాడులు నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, రత్నమ్మ, గంగిరెడ్డి, శ్రీనివాసులు, ఆనంద్, మణి, శంకరప్ప, లక్ష్మప్ప పాల్గొన్నారు.

స్వయం సహాయ సంఘాలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

– మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విశాలాంధ్ర –చిత్తూరు : స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధి దిశగా పయనించాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. శనివారం గూగుల్ మీట్ ద్వారా స్త్రీ నిధి , తదితర అంశాలపై సమీక్షించారు. ఈ గూగుల్ మెట్ కు చిత్తూర్ డి ఆర్ డి ఏ ఇన్చార్జి పిడి శ్రీదేవి, ఫైనాన్స్ డిపిఎం రవికుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రుణాలను సద్వినియం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించాలన్నారు. ఈ రుణాలను పక్కదారి పట్టించకుండా ప్రతి రుణాన్ని ఆర్థిక అభివృద్ధి కోసం సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలకు సంబంధించి నిధులు దుర్వినియోగం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. స్వయం సహాయక సంఘాల కోసం ఏర్పాటు చేసుకున్న బ్యాంకులు అన్ని బ్యాంకులు లాగానే రుణాలు అందించే విధంగా అభివృద్ధి చెందాలన్నారు. సెర్ప్ సీఈవో వీర పాండ్యన్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు ఆర్థిక లావాదేవీలను డిజిటల్ పేమెంట్ విధానంలో కొనసాగించాలన్నారు. తీసుకున్న ప్రతి రుణాన్ని ఆర్థిక అభివృద్ధి కోసమే వినియోగించుకోవాలని సూచించారు. స్త్రీ నిధి ఎండి హరి ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ నిధి రుణాలు మంజూరు, నిరర్థక ఆస్తుల విషయంగా ప్రతి 15 రోజులకు ఒకసారి క్షేత్రస్థాయిలో సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. స్త్రీ నిధి డీజీఎం సిద్ది శ్రీనివాస్ స్త్రీ నిధి ఆర్థిక వ్యవహారాల పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ నిధి ఏజీఎం వెంకట ప్రకాష్, ఐబీపీఎం సుబ్బారెడ్డి, స్త్రీ నిధి మేనేజర్ లు భార్గవ్ మోహన్ శరత్ జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

సహస్ర దీపాలంకరణ సేవలో

సంకీర్తనార్చనా సేవ

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సహస్ర దీపాలంకరణ సేవా కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ శోభా రాజు వారి శిష్యులు శనివారం సంకీర్తనాలపన చేశారు తొలుతగా "అన్నమ గాయత్రి" మంత్రంతో ప్రారంభి "బ్రహ్మ కడిగిన పాదము", " వెదుకుందామా..వెదుకుందామా. " అన్నమయ్య కీర్తనను వారి శిష్యులు వసంతి, సౌజన్య, చిరంజీవి మానస ఫటేల్ కలిసి అన్నమయ్య కీర్తనలు ఆలపించారు.కార్యక్రమానికి వాయిద్య సహకారం కీబోర్డ్ జాయ్, తబలా మంజునాథ్ సహకరించారు. అనంతరం ఆలయ వేద పండితుల ఆశీర్వచనంతో డాక్టర్ శోభారాజు కి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

బి.సి.ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బి.సి నాగరాజ్‌కి ఐసిటి అకాడమీ మ్యాంగో డి.బి ఎక్సలెంట్ అవార్డు

విశాలాంధ్ర – కుప్పం : అకడమిక్ అవుట్పుట్ మరియు పరిశ్రమ అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా ప్రతి అభ్యాసకుడు పరిశ్రమకు సిద్ధంగా ఉండటానికి సమాన అవకాశాన్ని కల్పించాలనే ఉద్దేశంతో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల మరియు ఐ సి టి అకాడమీ మధ్యవ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటు చేయడం జరిగిందని కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా స్. సుధాకర్ బాబు తెలిపారు. దీని ముఖ్యఉద్దేశము కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు మరియు అధ్యాపకుల మధ్య సాంకేతిక వృద్ధిని ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులు ఆవిష్కరణ, శ్రేష్ఠత మరియు నైపుణ్యాభివృద్ధిని పెంచడం తెలిపారు. ఐ సి టి అకాడమీ ద్వారా అధ్యాపకులు మరియు విద్యార్థుల శిక్షణ ప్రాథమిక లక్ష్యంతో, ఫ్యాకల్టీ డెవలప్మెంట్, స్కిల్ డెవలప్మెంట్, ఎంటర్ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్, అవుట్ ఎంపవర్మెంట్, ఇండస్ట్రీ–ఇన్స్టిట్యూట్ ఇంటరాక్షన్, డిజిటల్ ఎంపవర్మెంట్ మరియు రీసెర్చ్ – పబ్లికేషన్స్ కలసి పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన కార్యక్రమములో ఐ సి టి అకాడమీ రాష్ట్ర అధిపతి డాక్టర్ దినకర్ రెడ్డి గారు బి.సి.ఎన్ విద్య సంస్థల చైర్మన్ బిసి నాగరాజ్ కి ఐ సి టి అకాడమీ మ్యాంగో డి.బి ఎక్సలెంట్ అవార్డు ను మరియు రాయలసీమ ప్రాంతం ని కి సంబంధించి మ్యాంగో డి.బి బెస్ట్ కోఆర్డినేటర్ అవార్డును ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి. జయకుమార్ కు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఐసిటి అకాడమీ రిలేషన్ షిప్ మేనేజర్ నాగేశ్వరయ్య . వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్ . సునీల్ రాజ్ సిఈఓ ఎన్ సాగర్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ భాస్కరన్ పాల్గొన్నారు.

డిసెంబరు 28న 'డయల్ యువర్ ఈవో'

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : టీటీడీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం డిసెంబరు 28వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో జె.శ్యామలరావు కి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

హైకోర్టు న్యాయవాదిగా దేవర మనోహర్

రైతు కుటుంబం నుంచి ప్రారంభమైన ప్రస్థానం

ఉద్యమాలు ఊపిరిగా, పోరాటాలు ప్రాణంగా సాగిన ప్రయాణం

విశాలాంధ్ర – చంద్రగిరి: ఓ వైపు తను నమ్మిన సిద్ధాంతాల కోసం నిస్వార్థంగా రాజకీయాలు చేయడం, మరోవైపు న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేయడం లాంటి వ్యక్తులను అత్యంత అరుదుగా చూస్తుం టాం. అలాంటి కోవకు చెందిన వ్యక్తే యర్రావారిపాళెం మండలానికి దేవర మనోహర్.. ప్రస్తుతం చంద్రగిరి నియోజ కవర్గం జనసేన ఇన్చార్జ్ గా వ్యవహరిస్తున్నారు. ఇవాళ ఆయన గౌరవ హైకోర్టు న్యాయ వాదిగా ప్రమాణస్వీకారం చేశారు. రైతు కుటుంబం నుంచి ప్రారం భమైన ప్రస్థానం. యర్రావారిపాళెం మండలంలోని మారుమూల ప్రాంతంలో రైతు కుటుంబంలో జన్మించిన దేవర మనోహర్ ప్రాథమిక విద్యాభ్యాసం స్థానికంగా సాగింది. ఉన్నత చదువుల కోసం అగ్రరా జ్యం అమెరికా వెళ్లాడు. చదువు పూర్తి అవ్వగానే లక్షల జీతం పొందే సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాన్ని సంపాదించాడు. అప్పుడే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకుని ఇండియా తిరిగి వచ్చేశాడు. రాజకీయిలు అత్యంత ఖరీదు'తో కూడుకున్నవైన తమ అధినేత సూచనలతో ఒంటరిగా పల్లెపల్లె తిరుగుతూ ప్రజాసమస్యలను గుర్తించడం ప్రారంభించాడు. ఉద్యమాలు ఊపిరిగా, పోరాటాలు ప్రాణంగా సాగిన ప్రయాణం స్వగ్రామం నుంచి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకుని నామినేషన్ దాఖలు చేశాడు. అప్పటి ప్రత్యర్థులు నామినేషన్ పత్రాలు చించి వేశారు. ఇంటికి వెళ్లి దాడి చేశారు. తీవ్రంగా గాయపడి నెల రోజులు పాటు ఇంటికే పరిమితమ య్యాడు. మరో వైపు అక్రమ కేసులు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. ఎన్నో ఆటుపోట్లను, అవమానాలను తట్టుకుని, కేసులకు ఎదురొడ్డి, తను నమ్మిన సిద్ధాంతాల కోసం, తనను నమ్ముకున్న వారి కోసం ఉద్య మాలు ఊపిరిగా, పోరాటాలు ప్రాణంగా పెట్టి అహర్నిశలు శ్రమిం చాడు. అత్యంత హేమాహేమీలు ఉన్న నియోజకవర్గంలో ఒక్కో ఇటుక పేర్చుకుంటూ జనసేన జెండా'ను పల్లె పల్లెలో రెపరెప లాడించాడు. కూటమితో జత కట్టి పార్టీ గెలుపుకు ప్రధాన భూమిక పోషించాడు. తాజాగా మరో మెట్టు పైకి ఎక్కి హైకోర్టు న్యాయవాదిగా ప్రమాణస్వీకారం చేశారు. అటు రాజకీయ ప్రముఖులు, ఇటు ప్రజల నుంచి ప్రశంసలు పొందుతున్నాడు.

టిడిపిలో కుమ్ములాట

– నామినేషన్ పత్రాలు చించేసిన వైనం

– నీర్పాకోట నీటి సంఘం ఎన్నికలు వాయిదా

విశాలాంధ్ర–బుచ్చినాయుడు కండ్రిగ: సజావుగా జరగాల్సిన నీటి సంఘాల ఎన్నికలు కాస్త వాడివేడి బహిబాహిగా ఒకదశలో పోలీసులు మీదకి దాడికి పాల్పడేవిధంగా ఓటు హక్కు కలిగిన వారు తిరగబడ్డారు ఈ సంఘటన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో భాగంగా చోటు చేసుకున్నది. ఇద్దరు అభ్యర్థులు తెలుగుదేశం పార్టీకి చెందినవారు ఎన్నికలు కాళంగి కుడి కాలువ రిజర్వాయర్ కింద ఉన్న మూడు గ్రామాల ఉన్నాయి. నీర్పాకోట గ్రామానికి చెందిన దిలీప్, ఈ గ్రామంలో సుమారు 180 పైచిలుక ఓట్లు ఉన్నాయి, గాజులు పెళ్లూరు గ్రామంలో సుమారు 286 పై చిలుక ఓట్లు ఉన్నాయి. కాంపాళ్యం గ్రామంలో 150 ఓట్లు మాత్రమే ఉన్నాయి. ఇదే గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే వ్యక్తిని పోటీలో నిలబెట్టారు. అందరూ ఆలోచించకొని ఒక తాటిపైకి వచ్చే లోపల. మూడు గ్రామాల నీటి సంఘాల ఓటు హక్కు ఉన్న రైతులు లో లోపల ఒకే వ్యక్తిని బలపరచడానికి సిద్ధపడుతుండగా, పోలింగ్ బూత్‌లో కొండా దిలీప్ వర్గానికి చెందిన కొండబాబు మునిసుబ్బయ్య అనే వ్యక్తులు నామినేషన్ పత్రాలు చించేసారు. సత్యనారాయణ వర్గానికి చెందినవారు పోలీసులపై తిరగబడ్డారు, పరస్పరదాడులకు పాల్పడే విధంగా యువకులు తిరగబడ్డారు, పల్లమాల గ్రామంలో వివాదాస్పదంగా జరుగుతున్న ఎన్నికల్లో సీఐ తిమ్మయ్య సర్దుబాటు చేసే చర్యలు చేపట్టారు,ఎస్సై విశ్వనాథ నాయుడు మండల కేంద్రానికి హుటాహుటిన తన సిబ్బందితో చేరుకుని జరుగుతున్న వివాదం పై వివాదానికి పాల్పడిన వారిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టారు, ఎస్సై తన బలగంతో ఎన్నికలకు వచ్చిన ఓటర్లను బయటికి పంపే ఏర్పాటు చేశారు, ఎన్నికల అధికారి ఈ ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.